


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

ఆదివారం 12 అక్టోబర్ 2025 - పేజీలు 8




### పెదకాకాని శివాలయంలో అమ్మవారి

# నగలు మాయం

## ఇంటి దొంగలు పూజారిలేనని అనుమానం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ భ్రమరాంబ అమ్మవారి బంగారు నగలు అపహరణకు గురైనట్లు అధికారులు వెల్లడించారు. సుమారు మూడు లక్షల విలువైన 30 గ్రాముల బంగారం మాయమైన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది సేకరించిన వివరాల ప్రకారం శ్రీ గంగా భ్రమరాంబ అమ్మవారికి పెదకాకాని గ్రామానికి చెందిన ఓ దాత 132 గ్రాముల బంగారపు వడ్రానాన్ని బహుకరించారు . ప్రతి మూడు సంవత్సరాలకు దేవాదాయ శాఖకు చెందిన బంగారు ఆభరణాల వెరిఫికేషన్ అధికారి వచ్చి ,ఆలయంలోని బంగారాన్ని సరిచూసి రికార్డు చేసి వెళ్తారు .ఈ క్రమంలో మూడు నెలల క్రితం వెరిఫికేషన్ అధికారి ఆలయానికి వచ్చి, ఆభరణాలను వెరిఫై చేయగా , అమ్మవారి వడ్రాణం 132 గ్రాములు ఉండాల్సి ఉండగా,102 గ్రాములు మాత్రమే ఉందనీ, 30 గ్రాములు తగ్గటంతో ,విషయాన్ని ఆలయ అధికారులకు, అర్చకులకు తెలియజేసి, తగ్గిన బంగారాన్ని రికవరీ చేయవలసిందిగా సూచించారు. అమ్మవారి బంగారం ఆలయ ప్రధాన ప్రధాన అర్చకుడు ,ఉప ప్రధానార్చకుడు స్థానాచార్యుల వారి సంరక్షణలో ఉంటుందని , బంగారం ఎలా తగ్గిందో వివరణ ఇవ్వాలని , అధికారులు అర్చకులకు సూచించారు. మూడు నెలలైనా తగ్గిన బంగారం రికవరీ కాకపోవడంతో, దేవాదాయ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఆలయ డిప్యూటీ కమిషనర్ లీల ప్రసాద్ అర్చకులకు తెలిపారు. దీంతో మాయమైన బంగారం విషయం పై అర్చకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ, ఆలయ ప్రాంగణంలో గొడవ పడటంతో విషయం బయటకు తెలిసింది.

# ఐపీ పేరుతో ముందస్తు ప్రచారం..


- సెటిల్ మెంట్ తో పరిష్కారం !!
- ఉమ్మడి గుంటూరు జిల్లా లో కొంతమంది వ్యాపారుల కొత్త తరహా పన్నాగం...!?

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పల్నాడు జిల్లాలలో ఐపీలు పెట్టడం సరిపడిగా మారింది. సుమారు 14 నియోజకవర్గాల్లోనే ఏదో ఒక ప్రాంతాలలో నెలలో ఒకటి రెండు ఐపి లు పెట్టే దొంగ వ్యాపారులు బయటపడుతూనే ఉన్నారు. లక్షల మొదలుకొని కోట్లల్లో డబ్బులు వసూలు చేయడం వాటితో వ్యాపారాలు చేసుకొని వచ్చిన డబ్బులతో మరో ప్రాంతాలలో లీగల్గా దొరకకుండా ఉండేవిధంగా ఆస్తులు కొనుగోలు చేసుకుని దినమై పేర్లతో ఆర్థికంగా బలపడుతున్నప్పటికీ వాటినరికట్టే పరిస్థితులు గడ్డుగా మారాయి.

**తక్కువ ఆస్తులు.. ఎక్కువ అప్పులు**

అప్పులు కోట్లల్లో చేసి వాటితో వ్యాపారాలు చేయడంతో పాటు బినామీ పేర్లతో ఆస్తులు కొని ఆర్థికంగా బలపడుతున్నారు. అయితే అతనికున్న ఆస్తులు తక్కువగా చూపించడం వాటిని అన్ని తీసుకోమని డబ్బులు ఇచ్చిన వాళ్లకు చెప్పడంతో ఒక్కొక్కరికి కనీసం 10 శాతం కూడా వచ్చే పరిస్థితి లేక పోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు.




**నాయకుల అండదండలు**

తప్పులు చేసిన వారిని దండించకుండా వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. చేసిన తప్పులకు పరిష్కారం చూసుకోకుండా నాయకులు వద్దకు వెళ్లి ,వారి కాళ్ళ మీద పడటంతో, వారే వీరిని కాపాడే ప్రయత్నం చేస్తుండటంతో, నాయకులు పై ఉన్న నమ్మకం కూడా కోల్పోతున్నారు. అయితే అఘాయుతాలకు పాల్పడతారని ఉద్దేశంతో కాపాడు తున్నామని పలువు నాయకులు అంటున్నప్పటికీ మిగిలిన వారి బలవుతున్నారు అన్న విషయాన్ని కూడా మర్చిపోతున్నారని బాధను బాధ్యతలు వ్యక్తం చేస్తున్నారు.

**నమ్మకంగా అప్పులు**

కొంతమంది బడా వ్యాపారులు ముందస్తుగా నమ్మకంగా తోటి వ్యాపారులు, కొంతమంది ఆర్థిక స్థితిలో ఉన్న రైతులు, మిత్రులను టార్గెట్ గా వడ్డీలకు నగదు తీసుకుని వ్యాపారం కొనసాగిస్తున్నట్లు చేస్తారు. ముందుగా తీసుకున్నవి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కడుతూ ఉండటంతో భారీగా వడ్డీ వస్తుందని ఆశతో బాధితులు కూడా వారికి భారీ మొత్తంగా డబ్బులు వడ్డీకి ఇస్తారు.

**మిత్రుల ద్వారా సమాచారం బయటకు**

ఇక సంవత్సరం లేదా రెండు సంవత్సరాలు **మిగతా 3వ పేజీలో**

### ఆరోగ్యం కుదుటపడ్డాకే

# 'అన్నపర్రు' విద్యార్థుల డిశ్చార్జి

- విద్యార్థుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు అప్ డేట్ ఇవ్వండి
- మిగిలిన విద్యార్థులకు వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి
- 'అన్నపర్రు' ఘటనలు పునరావృతం కానివ్వొద్దు
- టెలీ కాన్ఫరెన్స్ లో మంత్రి సవిత



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జీజీహెచ్ లో చికిత్స పొందుతున్న అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి ఆరోగ్యం పూర్తిగా మెరుగయ్యేకే డిశ్చార్జి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్.వి.వి.రమణతో మంత్రి సవిత శనివారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న విద్యార్థు ఆరోగ్య పరిస్థితి గురించి జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్.వి.వి.రమణను అడిగి తెలుసుకున్నారు. 60 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో ఆసుపత్రికి చేరగా, ప్రస్తుతం 24 మంది మాత్రమే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఒక విద్యార్థి ఐసీయూలో చికిత్స అందజేస్తున్నామని జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్.వి.వి.రమణ తెలిపారు. ఆ విద్యార్థి ఇంతకుముందు నుంచే కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధడుతుండడంతో ఐసీయూలో వైద్యమందిస్తున్నామన్నారు. మరో ఇద్దరు విద్యార్థులు పెదనందిపాడు **మిగతా 3వ పేజీలో**

# రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అని , కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని డబల్ ఇంజన్ సర్కార్ రైతులకు మేలు చేసే కార్యక్రమాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార **మిగతా 3వ పేజీలో**

## అపరకర్మశాలకు రోటరీ క్లబ్ సాయం



**తెనాలి, మేజర్ న్యూస్ :**
పట్టణంలోని ఐతానగర్ అపర కర్మశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం సహకారంతో మూడు గదుల నిర్మాణం జరిగింది. దాతల సహకారంతో రూ 18.5 లక్షలు రోటరీ క్లబ్ నుండి రూ 1.5 లక్షలు కలిపి మూడు గదులు నిర్మాణం పూర్తి చేశారు. నూతన గదులను శనివారం రోటరీ క్లబ్ సభ్యులు సందర్శించారు. అపర కర్మశాల ఆవరణ లో మొక్కలు నాటారు. క్లబ్ అధ్యక్షుల నల్లూరి వెంకటేశ్వర్రావు, కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, డిస్టిక్ క్యాబినెట్ గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ, క్లబ్ సభ్యులు డోనార్ తాళ్లూరి సుబ్బారావు ను సన్మానించారు. కార్యక్రమంలో రైతు నాయకులు ఈదర పూర్ణచంద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలలో వైద్య సేవలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణంలోని పలు బాలుర, బాలికల ప్రభుత్వ వసతి గృహాలను నందులపేట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక సందర్శించి అక్కడ బాలబాలికలకు ఆరోగ్య సిబ్బంది మలేరియా సిబ్బంది సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విద్యార్థిని విద్యార్థులు పాటించవలసిన ఆరోగ్య సూత్రాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాంతులు, విరోచనాలు, జ్వరము తదితర అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. అక్కడ తగు వైద్య వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తామని తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ నీటి నిల్వలు వల్ల దోమల సంఖ్య పెరిగి వివిధ రకాల జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ తాడిబోయిన ఆదినారాయణ, పిడపర్తిచెంచయ్య, మరియదాసు, హెల్త్ విజిటర్ చింతలప్రసన్న పుష్పలత, ఏఎన్ఎంలు చెన్ను చంద్రమ్మ, కె. అక్కమ్మ, టి నాగలక్ష్మి , ఆశా కార్యకర్తలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రేవేంద్రపాడు గ్రామంలో పంట కాలువలను, మురుగునీరు పారుదలను పరిశీలించిన టిడిపి నాయకులు ,ఇరిగేషన్ అధికారులు

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామములో నీ పంట కాలువలను మురుగనీరు పారుదలను శనివారం అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు . స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కార్యాలయం నుండి అరుణ్ , ఇరిగేషన్ జేఈ, టిడిపి నాయకులు కే . శ్రీ అనిత వాసిరెడ్డి శ్రీనివాసరావు, ఇజ్జ గాని వీర శంకర్, కే వాసు బాబు తదితరులు పాల్గొన్నారు .





# చట్టసభలలో నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలి

### – ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు

**పాత గుంటూరు మేజర్ న్యూస్ :** స్వాతంత్రం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు గడుసున్నప్పటికీ చట్ట సభలలో నాయీబ్రాహ్మణులకు ప్రాతినిత్యం కరువైందని నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ సమస్యలను లేవనెత్తటానికి ఒక ప్రజా ప్రతినిధి కూడా లేకపోవడం రాజకీయ వివక్షతకు గురైనట్లే అని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు అన్నారు 79 సంవత్సరాలుగా అనేక రాజకీయ పార్టీలు పరిపాలించినప్పటికీ నాయీబ్రాహ్మణులు అసెంబ్లీ మెట్లు కూడా ఎక్కలేదని ఆవేదన చెందారు నేటి కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు చట్టసభలలో అవకాశం కల్పించాలని నరసింహారావు విజ్ఞప్తి చేశారు. గుంటూరు స్థానికంగా ఉన్న కమ్యూనిటీ హాలులో నాయీ బ్రాహ్మణ జేఏసి సమావేశము జిల్లా అధ్యక్షులు కొండూరు అంకమ్మరావు అధ్యక్షతన జరిగింది. ఆయుర్వేదిక పితామహులు శ్రీ ధన్వంతరి జయంతి ఉత్సవాలను అధికారకంగా నిర్వహించాలని ప్రతి జిల్లాలో శ్రీ ధన్వంతరి విగ్రహాలను ప్రభుత్వం ఏర్పాటు చేయుటకు జీవో విడుదల చేయాలని రాజ



కీయ వివక్షత గురైన నాయీబ్రాహ్మణులకు చట్టసభలలో అవకాశం కల్పించాలని నాయీబ్రాహ్మణులపై దాడులు అత్యాచారయత్నాలు అధికమవుతున్న దృష్ట్యా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కార్పొరేట్ శక్తులు వలన క్షవరవృత్తి సంక్షోభంలోకి నెట్టివేయటం వలన నాయీబ్రాహ్మణ వృత్తిదారులకు పేటెంట్ హక్కు కల్పించాలని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 10 లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేసి వృత్తిదారులను ఆదుకోవాలని నాయీబ్రాహ్మణులు రాష్ట్ర సంఘ కార్య కలాపాలు నిర్వహించుకొనుటకు రాజధాని ప్రాంతంలో ఐదు ఎకరాలు స్థలాన్ని కేటాయించాలని వాయిద్య కళాకారులకు మూడు ప్రాంతాలలో మూడు సంగీత పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆటో కార్మికులకి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లుగా సెలూన్ షాపులు వారికి కూడా అందించి ఆదుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మాదించడమైంది. ఈ సమావేశంలో నాయీబ్రాహ్మణ సీనియర్ నాయకులు ముక్కెర రాజు కొమ్మూరు మల్లికార్జునరావు నాయీ బ్రాహ్మణ జేఏసీ గుంటూరు అర్బన్ కమిటీ ప్రధాన కార్యదర్శి తిరువల్లూరు హరినాథ్ బాబు నాయీబ్రాహ్మణ సౌందర్య శాలల సంక్షేమ విభాగం గుంటూరు అర్బన్ కమిటీ అధ్యక్షులు గంగాధరపు భాస్కర్ ఆర్గనైజర్ కె బతేశ్వరరావు ఉపాధ్యక్షులు పెద్దప్రోలు శ్రీమన్నారాయణ సహాయ కార్యదర్శి నాగులవంచ రవీంద్ర తదితరులు పాల్గొని ప్రసంగించిన వారిలో ఉన్నారు.

# 109 మంది వివిఐటియు విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్న లాజికల్ యూనివర్శిటికి చెందిన 109 మంది విద్యార్థులు ఉత్పత్తి ఆధారిత మరియు సాఫ్ట్వేర్ సంస్థలైన కాగ్నిజెంట్ (డిజిటల్ నర్చ్యూర్) డెల్టా ఎక్స్, ఫ్లిస్ట్ ల్యాబ్స్, జెన్ ట్రీ ట్యాబ్స్, టెక్ అవుట్ సొల్యూషన్స్, ఈఫిల్ టెక్ సొల్యూషన్స్, పాలెక్, సెర్వాడ్ వంటి బహుళజాతీయ సంస్థలలో ఉద్యోగ నియమకాలు పొందారని వివిఐటియూ వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. యూనివర్శిటి నందు ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో పాల్గొన్న 2022-2026 బ్యాచ్ విద్యార్థులు ఈ నియమకాలు పొందారని తెలిపారు. ఉద్యోగ నియామకాలు పొందిన విద్యార్థులు 3 నుండి 8 లక్షల వార్షిక వేతనంతో నియామకాలు పొందారని తెలిపారు. మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ వంటి కోర్ బ్రాంచిలకు చెందిన విద్యార్థులు అత్యధికంగా 75 మంది ఈఫిల్ టెక్ సొల్యుషన్స్ నందు నియామకాలు సాధించడం సంతోషకరమని అన్నారు. ప్రతి విద్యార్థిని పరిగణనలోనికి తీసుకొని 3వ సంవత్సరం నుండే ఇంటెన్సివ్ శిక్షణను అందిస్తున్నామని, బహుళ జాతీయ సంస్థల ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులను పారిశ్రామిక అవసరాలకు తగట్టు అధునాతన సాంకేతిక అంశాలలో శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం నియామకాలు పొందిన విద్యార్థులను చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ వైస్ చాన్సలర్ ప్రొ. కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డా. వై. మల్లికార్జునరెడ్డి, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఏ. వెంకటేష్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. యు.మాధవయ్య మరియు ప్లేస్మెంట్ బృందం అభినందించారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంతకాల సేకరణ

**తెనాలి, మేజర్ న్యూస్ :**
ఓట్ చోర్ గద్దె చోర్ అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ శనివారం కొనసాగింది. తెనాలి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ బిల్డింగ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశిధర్ రావు, తెనాలి టౌన్ ఉపాధ్యక్షుడు గుర్రపు ద్వారకా శ్రీనివాస్, భీమా రమేష్ స్టీవెన్ బాబు శంకర్రావు అఖిల్ శ్రీను మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డు స్టేడియం వద్ద నియోజవర్గపు బీసీ సెల్ అధ్యక్షులు మర్రిపూడి రాంబాబు కూతురి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.



## సిజెఐ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద భారతదేశ సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గవాయ్ పై జరిగినటువంటి దాడిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్త పరచడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాడు అనగా 2018 సంవత్సరంలో ఉన్నటువంటి ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా శబరిమల ఆలయంలో ఆడవారికి కూడా ప్రవేశం కల్పిస్తూ తీర్పునిచ్చారు మరి ఆనాడు మాట్లాడినటువంటి వారు ఇదే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే గావాయ్ మాట్లాడితే బుటు విసిరారు అంటే ఒక దళితుడు ఉన్నత స్థాయిలో ఉండకూడదనేది ఇక్కడ పూర్తిస్థాయిలో అర్థం అవుతా ఉన్నది కాబట్టి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేదంటే సామాన్యమైనటువంటి దళితులకి రక్షణ లేదు అని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ గుండాల ఆనంద మాదిగ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటా సుబ్బు మాదిగ. ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ. ఎమ్మార్పీఎస్ వినుకొండ ఇన్చార్జి పచ్చిగోళ్ళ సుధాకర్ మాదిగ. ఎమ్మార్పీఎస్ పట్టణ కోకనే ఉన్నారు ఎమ్మార్పీఎస్ పట్టణ ఉపాధ్యక్షులు మిట్ట మహేష్ మాదగ ,కుందా రాజా మాదిగ. పట్టణ నాయకులు వేశ పోగు తిమోతి మాదిగ. మిట్ట ప్రభు మాదిగ చింతరాల రమేష్ మాదిగ తనీకొండ నాగేశ్వరావు మాదిగ. పత్తిపాటి బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య స్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి

**గుంటూరు మేజర్ న్యూస్ :** పెదనందిపాడు మండలం అన్నపర్రు బీసీ బాలుర హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి సవిత తో పాటు అధికారులతో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. విద్యార్థుల అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గుంటూరు జనరల్ ఆస్పత్రిలో 24 మంది విద్యార్థులు ఉన్నారని.. వీరిలో ఒక విద్యార్థికి ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఉండడంతో ఐసీయూలో ఉంచి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. పెదనందిపాడు వైద్య శిబిరంలో చికిత్స పొందిన వారిలో ఇద్దరు మినహా అందరిని డిశ్చార్జ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం



విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని సీఎం అడిగారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని మంత్రి తెలిపారు. ఐసీయూలో ఉన్న ఓ విద్యార్థికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని... అయితే నిపుణుల సూచనలతో ఆ విద్యార్థిని మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా మెరుగైన తర్వాతే ఆస్పత్రి నుంచి డిశ్చార్చ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్నపర్రు హాస్టల్లోని సౌకర్యాలు, ఆహారంలో నాణ్యత, మంచి నీటి సరఫరా వంటి అంశాలపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం అన్నపర్రు గ్రామంతో సహా హస్టల్లో శానిటేషన్ కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. ఫుడ్ పాయిజన్ వల్ల ఈ ఘటన జరిగిందని వైద్యులు ప్రాథమికంగా చెప్పారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నీటి, ఆహార నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబుకు పంపామని మంత్రి సవిత సీఎం దృష్టికి తెచ్చారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని మంత్రి, అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# అధునాతన వసతులతో రైతు బజార్ నిర్మాణం : కమిషనర్

**గుంటూరు మేజర్ న్యూస్:** నగర ప్రజల సౌకర్యార్థం బృందావన్ గార్డెన్స్ కుందుల రోడ్డు లో అధునాతన వసతులతో కూడిన రైతు బజార్ నిర్మాణం జరగనున్నదని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం మార్కెటింగ్ శాఖ, నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి బృందావన్ గార్డెన్స్ లోని కుందుల రోడ్డు నందలి రైతు బజార్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బృందావన్ గార్డెన్స్‌లోని కుందుల రోడ్డు నందు రైతు బజార్ నిర్మాణానికి నగర పాలక సంస్థ స్థలాన్ని కేటాయింపు ప్రక్రియ పూర్తి అయిందని, సదరు రైతు బజార్ నిర్మాణానికి



ఇప్పటికే మార్కెటింగ్ శాఖ వారు నిధులు మజూరు చేయుట కూడా జరిగిందని, రైతు బజార్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అంతేకాక నిర్మించబోయే రైతు బజార్‌ని ఆధునిక వసతులతో సెల్లార్ పార్కింగ్ తో కూడి 2 అంతస్తులు ఉండేలా విశాలంగా షాప్ లు ఉండేలా నిర్మాణం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సదరు రైతు బజార్ నిర్మాణం ప్రాంతంలో నగర పాలక సంస్థ స్థల సర్వే సమగ్రంగా చేపట్టి, ఆక్రమణలు గుర్తిస్తే చట్టప్రకారం తొలగించాలని సిటి ప్లానర్, సర్వేయర్లను ఆదేశించారు. రైతు బజార్ వెలుపల రోడ్డు మీద ట్రాఫిక్‌కి అవరోధంగా ఏ విధమైన ఆక్రమణలు లేకుండాచర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపి రెహ్మాన్, మార్కెటింగ్ శాఖ ఏడి సత్యనారాయణ చౌదరి, కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్ ఇతర అధికారులు సిబ్బంది, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# “లీడర్ విత్ కేడర్” కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

గుంటూరు మేజర్ న్యూస్ : “ఇప్పటి వరకు నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటూ ఈ స్థాయికి తేవడమే కాక పెద్ద ఎత్తున నా జన్మదిన వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు” అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తెలియజేశారు. వినూత్న సేవా కార్యక్రమాలతో వారోత్సవాలు, పుట్టినరోజు నాడు వాడ వాడలా అంబరాన్నంటిన సంబరాలు నిర్వహించిన అందరికీ ఆయన శిరసు వంచి చేతలు జోడించి నమస్కరించారు.ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పుట్టినరోజు వేడుకలను స్వచ్ఛందంగా నిర్వహించిన అభిమానులు, పార్టీ కార్యకర్తలతో



బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో శనివారం “లీడర్ విత్ కేడర్” కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, “ఓవైపు అధికారంలో లేము. మరోవైపు అక్రమ కేసులు.. అరెస్టులు.. ఆంక్షలు.. వేధింపులు వెంటాడుతున్నాయి. అయినా అప్పిరెడ్డి మావాడు అంటూ ఆకాశమే హద్దుగా చూపించిన మీ అభిమానానికి కొలతలు లేవు.. కొలమానాలు లేవు..” అని స్పష్టం చేశారు. నా జీవన పయనం మీతోనే అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పరమైన కార్యక్రమం కానప్పటికీ.. మనకి మంచి రోజులు రావాలంటే రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్న వాస్తవాన్ని గుర్తెరిగి ప్రతి ఒక్కరూ వైయస్ జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునే దిశగా కంకణబద్ధులు కావాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు.

## రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది

(మొదటి పేజీ తరువాయి)

మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం గుంటూరు లాంలోని ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం కృష్ణా అడిటోరియంలో న్యూడిల్లీ నుంచి ప్రధాని నరేంద్రమోదీ పీఎం ధన్ - ధాన్య కృషి యోజన మరియు పప్పు ధాన్య ఆత్మ నిర్భరత మిషన్ ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పీఎం ధన్ ధాన్య యోజన రైతుల ఆర్థిక శక్తివంతతకు దారితీస్తుందని, పప్పుధాన్య ఆత్మనిర్భరత మిషన్ ప్రోటీన్ భద్రతలో స్వయం సమృద్ధి దిశగా పెద్ద అడుగు అని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా రూ. 42,000 కోట్లు విలువైన వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక తదితర అనుబంధ రంగాలకు చెందిన ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పీఎం ధన్ %-% ధాన్య కృషి యోజన ద్వారా దేశంలో 100 జిల్లాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి రైతులకు కేంద్ర ప్రభుత్వం 30 పథకాల ద్వారా ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, పంటల వైవిధ్యంతో రైతుల ఆదాయం రెట్టింపు లక్ష్యం అని, ప్రధాని మోదీ దృష్టిలో ప్రతి రైతు సమృద్ధి భవిష్యత్తు చిహ్నం అని చెప్పారు. పీఎం ధన్ %-% ధాన్య కృషి యోజనలో రాష్ట్రంలో ఎంపికైన అల్లూరి సీతారామరాజు, అనంతపురం, శ్రీ సత్య సాయి, అన్నమయ్య జిల్లాలలో రానున్న ఆరు సంవత్సరాలు అవస్థాపన సౌకర్యాలపై దృష్టిపెట్టి వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పత్తుల పెంపు, నాణ్యతపై దృష్టి, పంట అనంతరం నష్టాలు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా వివిధ పథకాల ద్వారా ప్రోత్సాహం అందిస్తారు అన్నారు. పప్పు ధాన్యాల ఉత్పత్తి-ఉత్పాదక పెంచటంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటారు అని తెలిపారు.

**చివర గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

రైతులు సాగుచేసిన పప్పు ధాన్యాలను చివర గింజ వరకు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు అధిక దిగుబడి విత్తనాలు, ఆధునిక సాంకేతిక సాయం, మార్కెట్ అనుసంధానం లభించనుందని అన్నారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలనే సంకల్పంతో ఈ పథకాలు ప్రారంభించారని తెలిపారు. పంట నష్టాలకు భరోసా %-% మార్కెట్ సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతులను ఆనందంగా ఉంచడానికి అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి ముందుకు వెళుతున్నాం అన్నారు. రైతుల నుంచి సీసీఐ ద్వారా సక్రమంగా పత్తి కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

**పంటల మార్పుకు రైతులు ముందుకు రావాలి**

రైతులు ఒకే విధమైన పంటలను సాగు చేయకుండా ప్రకృతి సాగు పద్ధతులను అవలంబించాలన్నారు. విదేశాలకు ఎగుమతులకు వీలుగా పంట ఉత్పత్తుల్లో నాణ్యతను పెంపొందించే సాగు విధానాలను పాటించాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ అవసరమైన పూర్తి సహాయ సహకారాలను నిరంతరం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని, పంటల వైవిధ్యాన్ని పెంచి, ఆదాయాలను రెట్టింపు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు కష్టానికి గౌరవం ఇవ్వడం, మార్కెట్ సదుపాయాలు కల్పించడం, పంట నష్టాలకు భరోసా ఇవ్వడం ఇవన్నీ మా ప్రభుత్వ ప్రాధాన్యతలు అని తెలిపారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎక్స్అఫిషియో సెక్రటరీ బి రాజశేఖర్, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామంజనేయులు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి డా.ఆర్.శారద జయలక్ష్మి దేవి , పౌర సరఫరాల సంస్థ వీసీ అండ్ యండీ ఎస్.ఢిల్లీ రావు , వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా.మనజీర్ జిలానీ సామూన్ , సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఏ.పీ సీడ్స్ డైరెక్టర్ సతీష్ , పీషరీస్ కమిషనర్ రవి శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## జిజిహెచ్‌ను సందర్శించిన కలెక్టర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా శనివారం సందర్శించారు. ఆసుపత్రిలో వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న వారిని పరిశీలించారు. బీసీ వసతి గృహం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సందర్శించి పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి పర్యవేక్షకులు రమణ తెలియజేశారు. విద్యార్థులకు, అత్యవసర చికిత్సల కోసం వచ్చే ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించుటకు వైద్యులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని వివిధ విభాగాల్లో మరమ్మతులకు గురైన పరికరాలు ఉంటే వాటిని కూడా ఉపయోగంలోకి తీసుకుని రావాలని అన్నారు. అనపర్రు వసతిగృహంలో విద్యార్థులందరూ ఆరోగ్యంగానే ఉన్నారని జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ అధికారి చెన్నయ్య తెలిపారు. జిల్లాలో ఉన్న 33 వసతి గృహాలకు గాను, 24 వసతిగృహాల్లో ఇప్పటికే నీటి నమూనా పరీక్షలు నిర్వహించామని చెప్పారు. మిగిలిన వసతి గృహాల్లో సైతం నీటి నమూనా పరీక్షలు పూర్తి చేస్తామని చెప్పారు. అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అన్ని వసతి గృహాల్లో నీటి తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం జరిగిందని ఆయన వివరించారు.జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఇతర అధికారులు అనపర్రు గ్రామాల్లో పరుగు పర్యటించి అచ్చట పారిశుధ్యం, తాగునీటి పరిస్థితులు పరిశీలించారు.

## ఐపీ పేరుతో ముందస్తు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

కాగానే పలువురి మిత్రుల ద్వారా, ఫలానా వ్యాపారి ఐపీ పెడుతున్నారు అనే భయం, భ్రమ అప్పు ఇచ్చిన వారి మదిలో కల్పిస్తారు. వాళ్లే బహిరంగ ప్రచారం చేస్తారు. దీంతో డబ్బులు తీసుకున్న వ్యక్తిపై ఒత్తిడి తేవడంతో అతను ఐపి పెడుతున్నట్లు సీన్ క్రియేట్ చేస్తారు

**అప్పులు ఇచ్చిన వారు హాస్పటల్లో పాలు**

అప్పులు ఇచ్చిన వారు సొమ్ము వస్తుందో రాదు అనే భయంతో హాస్పటల్లో చేరి చికిత్సలు చేయించుకుంటూ ఉంటారు. ఇక అక్కడి నుంచి తంతు మొదలవుతుంది. అప్పిచ్చిన వారు గుండెల్లో రైళ్లు పరుగెత్తడం, గుండె దడ మొదలవుతుంది. ఇక పాపం అప్పు ఇచ్చిన పాపానికి చచ్చినట్లు బాబ్బాబు.. అంటూ ఎంత వీలైతే అంత అసలులో వచ్చేలా ప్లాన్ వేసి మధ్యవర్తుల ద్వారా సెటిల్ మెంట్లు ప్రారంభం చేసి అప్పు తీసుకున్న ప్రభుద్దులు ఇచ్చిన వారికి సగమో... పావు ఎమౌంట్ ఇస్తామని బేరసారాలు సాగిస్తారు...!!

**ఐపీ పెట్టకుండా.. నోటీసులు ఇస్తున్నట్లు బిల్డప్**

ఐపీ నోటీసులు మాత్రం ఇవ్వకుండా ఇస్తున్నట్లు బిల్డప్ క్రీయేట్ చేస్తారు...కానీ అలాంటి పనులు చేయరు.ఇక అప్పిచ్చిన వారు..వడ్డీ సంగతి దేవుడెరుగు...అసలులో బొక్క వస్తుంది కదా అని అసలులో వచ్చిన వరకు బేరాలు పెట్టుకుంటారు.

**మధ్య వ్యక్తులు ద్వారా సెటిల్మెంట్లు**

ఆది సెటిల్ మెంట్ సాగిస్తూ కోట్ల రూపాయల ఇచ్చి, లక్షల రూపాయలు అప్పు పుచ్చుకున్నవారు లబోది పోమంటూ బోరుణ వినిపిస్తున్నారు.పాపం అప్పిచ్చిన వారి కంట కన్నీరు... అప్పు తీసుకుని బురిడీ కొట్టిన వారి ఇంట పన్నీరు...!! ఇలా పలువురు అప్పులు తీసుకోవడం... ఇచ్చిన వారికి స్వర్గం చూపించి వారిని బికారులను చేయడం రివాజుగా మారిందని, ఇలాంటి వారి పట్ల చట్టం కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడానికి అవకాశం లేకుండా పోతున్నదని నష్టపోయిన బాధితులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ పిచ్చే వారు కూడా నిజాయితీగా కట్టే వారికి ఆంక్షలు విధిస్తూ ఇటువంటి వారికి ఎటువంటి ఆంక్షలు లేకుండా కోట్లల్లో ఇస్తుండటమే వారికి ఆసరాగా మారింది. ఇటువంటి వారిపై అప్రమత్తంగా ఉండి ఉండరావడం కాకుండా బాధితులకు న్యాయం చేసే దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని బాధితులు కోరుతున్నారు.

### ఆరోగ్యం కుదుటపడ్డాకే

## ‘అన్నపర్రు’ విద్యార్థుల డిశ్చార్జి

(మొదటి పేజీ తరువాయి)

కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్నారన్నారు. మిగిలిన విద్యార్థులను ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆ విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా కుదుటపడిన తరవాతే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై గంటకు గంటకూ అప్ డేట్ ఇవ్వాలని స్పష్టంచేశారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న విద్యార్థిని తక్షణమే ఎయిమ్స్ కు తరలించాలని మంత్రి సవిత ఆదేశించారు.

**వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి**

డిశ్చార్జి అయిన విద్యార్థులతో పాటు హాస్టల్ లో ఉన్న మిగిలిన విద్యార్థులను వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణను, డైరెక్టర్ మల్లికార్జునను మంత్రి సవిత ఆదేశించారు. హాస్టల్ లో పరిశుభ్రతతపై తీసుకున్న చర్యలు గురించి డీబీసీడబ్ల్యూవో మయూరిని అడిగి తెలుసుకున్నారు. వేడి చల్లార్చిన నీటితో పాటు తాజా ఆహారమే వారికి అందివ్వాలన్నారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ చల్లాని స్పష్టం చేశారు. హాస్టల్ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లకు వెళ్లదలుచుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను పిలిచి వారితో పంపించాలన్నారు.

**‘అన్నపర్రు’ లాంటి ఘటనలు పునరావృతం కానివ్వొద్దు**

అన్నపర్రు బీసీ హాస్టల్ లాంటి ఘటన రాష్ట్రంలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండేలా వార్డెన్లను ఆదేశించాలన్నారు.

# సత్వర రెవెన్యూ సేవలు ప్రజలకు అందించాలి

**– ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్**





**పెదకాకాని మేజర్ న్యూస్ :** రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ ప్రజలు సమస్యల పరిష్కారం కోసం రోజుల తరబడి తిరగకుండా ప్రజల రెవెన్యూ సమస్యల పట్ల రెవెన్యూ అధికారులు సత్వరం స్పందించి వెంటనే పరిష్కారం చూపాలని ప్రజలకు రెవిన్యూ అధికారులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధానకర్తలుగా అధికారులు ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత అధికారుల దేనిని అధికారుల సత్ప్రవర్తనతోనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు మండల కేంద్రమైన పెదకాకానిలోని తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అదనపు భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నిర్వహించారు

అనంతరం పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం యాదవ పాలెం ఏరియాకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త దానబోయిన వీరాస్వామి కుమారుడు వివాహ మహో త్సవ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు పెదకా కాని మండలం తెలుగుదేశం పార్టీ B.C. సెల్ నాయకుడు వుప్పాల రామమూర్తి కుమారుడు వివాహ మహోత్సవ కార్య క్రమంలో పెదకాకాని గ్రామం చెందిన లాయర్ కారంకి లక్ష్మీనారా యణ కుమారుడు వివాహం ఆదివారం జరిగింది

శనివారం వరుడు వధువులుతో నిర్వహించిన సత్యనారా యణ స్వామి వారి వత్రం పూజ కార్యక్రమంలో పాల్గొని వరుడు వధువు ను ఆశీర్వదించారు.

# 8వ యోగశిక్షణా శిబిరం ముగింపు





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం 6:00 నుండి నరసరావుపేట రావిపాడు రోడ్డు లోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు 8వ యోగశిక్షణా శిబిరం ముగింపు ఆనంద మహోత్సవం, శ్రీ వేంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ముగింపు ఆనంద మహోత్సవం కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఆతుకూరి వేంకటేశ్వర యోగి గురూజీ అనుగ్రహ భాషణం, ఆశీర్వాదం అందజేశారు యోగం భగవదార్చన ద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని వ్యసనాలను మానుకొని ఆరోగ్యంగా ఆనందంగా జీవించవచ్చని, విద్యార్థి దశలో యోగంలో చేరితే మొదటి పది స్థానాల్లోనే ఆ విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరుస్తారని క్రమశిక్షణ అలబడుతుందని ఇది యోగం ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు 28 రోజులు పూర్తి హాజరు అయిన వారికీ మరియు శ్లోకాలు రాసి అప్పజెప్పిన వారికి ప్రతిభా పురస్కారాలను బోధక యోగచార్యులు జల్లి శ్రీనివాసరావు నందనయోగి గురూజీ యోగా సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం ఉచితంగా ఇచ్చిన గంగూరి శ్రీనివాసరావు, మేళ్లచెరువు వీరాంజనేయులు ఎం ఏ ఎం కళాశాల అధినేత మేదరమెట్ల శేషగిరిరావు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు బిఎస్ ఎన్ఎల్ జనరల్ మేనేజర్ గుంటుపల్లి చంద్రశేఖర్ కనమర్లపూడి శారద ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. సహాయ గురువులు సాంబ శివరావు, నాగ లక్ష్మయ్య యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు విచ్చేసిన అందరికీ యోగప్రసాదం అల్పాహారంగా అందజేశారు.

# బ్రాహ్మణులు అన్నిరంగాల్లో రాణించాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :** బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించి సమాజానికి దిక్సూచి కావాలని రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ బుచ్చిరామ్ ప్రసాద్ ఆకాంక్షించారు. వేదిక్ బ్రాహ్మణ సేవ సమాఖ్య ఆధ్వర్యంలో బుచ్చి రాంప్రసాద్ అభినందన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ, తెనాలి టిడిపి ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా వేమూరి శాసనసభ్యులు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్క ఆనందబాబు మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల పాత్ర చాలా ప్రాముఖ్యమైనదన్నారు. తొలి నుండి కూటమి ప్రభుత్వం బ్రాహ్మణులకు అండగా ఉందన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణులకు టిట్కో ఇళ్ళను నిర్మించి ఇచ్చామని పెన్షన్లను అందజేశామని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాల్లో ఒకప్పుడు ముందున్నది బ్రాహ్మణులని రాబోయే రోజుల్లో కూడా రాజకీయంగా వ్యాపార రీత్యా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. సమాజ హితం కోరే బ్రాహ్మణులు గౌరవప్రదంగా జీవించడానికి బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తాడేపల్లి



సూర్యనారాయణ (సూరిబాబు) పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద సూర్య, వేదిక బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షులు అమ్ముని సుబ్రహ్మణ్యం, వెలగలేటి గంగాధర్, నారాయణం వేణుగోపాల్, తాడేపల్లి శివ కుమార్, కుందేటి సుబ్రహ్మణ్యం, ప్రసాద్, యజ్ఞ రామకృష్ణ, కుమార్, సీతారామ శాస్త్రి, లక్ష్మీ కాంత్, శ్రీనివాస్, అనిల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గా డీవీ నరసింహం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**



మంగళగిరిలో ప్రముఖ విద్యాసంస్థ అయిన వీటీజేఎం, ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలకు సెక్రటరీ, కరస్పాండెంట్ గా దామర్ల వెంకట నరసింహం నియమితులయ్యారు. ఈ నెల 6వ తేదీ జరిగిన కళాశాల కమిటీ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఇసునూరి చంద్రమోహన్ శనివారం తెలిపారు. నరసింహం ఉన్నత విద్యావంతుడు. హైకోర్టు న్యాయవాది. మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ కమిటీ సభ్యులుగానూ ఉన్నారు. వీరు గతంలో పలు దినపత్రికల్లో విలేకరిగా పనిచేసి సామాజికపరంగా సమర్థవంతమైన సేవలందించారు. నరసింహం తండ్రి లేటు దామర్ల రంగనాయకులు సేల్స్ ట్యాక్స్ ప్రాక్టీషనర్ గా ఈ ప్రాంతవాసులకు చిరపరిచితులు. నరసింహం తండ్రి వారసత్వంగా మంగళగిరి పాతబస్టాండ్ సెంటర్లో డీఎస్ రంగనాయకులు అండ్ కో (అడ్వకేట్స్, ఆడిటర్స్) సంస్థను విజయవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో వీటీజేఎం, ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలకు డీన్ గా వున్న నరసింహం కీలకమైన సెక్రటరీ, కరస్పాండెంట్ బాధ్యతలను చేపట్టారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ లోని జెండర్ ఈక్వాలిటీ క్లబ్, ఉమెన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చేంజింగ్ మైండ్ సెట్స్ ఫ్రమ్ డిస్క్రిమినేషన్ టు ఎంపవర్మెంట్ అనే థీమ్ తో బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండర్ ఈక్వాలిటీ క్లబ్ విద్యార్థి సమన్వయకర్త ఎ తనుశ్రీ బాలికల హక్కులు, సమాన అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. నిర్మల ఫార్మసీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి మాట్లాడుతూ ప్రతి బాలికకు విద్య, గౌరవం, స్వేచ్ఛ అందే సమాజం నిర్మించడం మనందరి బాధ్యత అన్నారు. బాలిక ఒక కుటుంబానికి వెలుగుగా, సమాజానికి ఆధార స్తంభంగా నిలుస్తుందన్నారు. వివక్షను తొలగించి, ఆత్మవిశ్వాసం పెంచి, తమ ప్రతిభను చాటుకునే వేదికలను అందించడం ద్వారా మాత్రమే సత్యమైన సాధికారత సాధ్యమవుతుందన్నారు. బాలికలు తాము తక్కువగా చేసుకొని ఆడపిల్లలుగా పుట్టినందుకు నిందించుకోకుండా, ఉత్సాహంగా జీవితంలో ఒక లక్ష్యంతో, విజయాలతో కొనసాగాలన్నారు. ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ ఆర్. రత్న మంజుల మాట్లాడుతూ బాలికలు కేవలం రేపటి తల్లులు కాదని నేటి నాయకులు కూడా అన్నారు. సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి తమ కలల దిశగా అడుగులు వేయాలన్నారు. విద్యార్థినులు తమ జీవితంలో ధైర్యం, నిబద్ధత, నైతికతను ప్రదర్శించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బాడీ అండ్ ఆర్గాన్ డోనర్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా కార్యదర్శి కె. నర్మద ప్రిన్సిపల్ డా. బి. పాముల రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. రేఖా నరేష్ బాబు ఎస్. స్వాతి, డా. ఎస్కే. ఫైజాన్ అలీ విద్యార్థి సమన్వయకర్తలు కె. నియాజ్ ముస్తఫా, బి. తేజా వివేక్, కె. రాధాకృష్ణ, పి. స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు.

# మాకొద్దు ఈ వార్డెన్ కూక్

**– అన్నపర్రు బీసీ హాస్పిటల్ విద్యార్థులు ఆందోళన**
**– వాళ్లిద్దరూ ఉంటే మా పిల్లలు ఇక్కడ ఉంచామంటూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన**



**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్ :** మాకు ఈ హాస్టల్ వార్డెన్ వద్దు, కుక్ వద్దు వారు ఉంటే మా పిల్లలు లను ఇక్కడ ఉంచామంటూ హాస్టల్ లోని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. శనివారం మధ్యాహ్నం అన్నపర్రు బీసీ హాస్టల్ వద్ద బీసీ సంక్షేమ శాఖ డెప్యూటీ డైరెక్టర్ మయూరి ఎదుట వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆహారం బాగా లేదని మా పిల్లలు ఫోన్ చేసి చెబుతుంటే, వార్డెన్, కుక్ మా పిల్లలను చితక బాదుతున్నారని, వారి బాధ ఎవరికీ చెప్పమంటారని వారు ఆమె ముందు ఆవేదన వ్యక్తం చేశారు. మా మీద ఎవరికైనా పిర్యాదు చేస్తే మీ అంతు చూస్తామని బెదిరించి, వారిపై దాడులు చేస్తున్నారని, మా వాళ్ళు ఎవరికీ చెప్పు కోలేక మదన పడుతున్నారని వారు హాస్టల్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము తిన్న తర్వాత వంట పాత్రలు కూడా మా చేత కడిగిస్తున్నారని, అవి కడగలేదు అని మమ్మల్ని తిడుతూ కొడుతున్నారని విద్యార్థులు డి డి మయూరి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తినే తిండి బాగా లేదని చెప్పిన మా మీద దాడి చేస్తున్నారని, అదేమంటే మీకు టీసీ లు ఇప్పించి మీకు చదువులు లేకుండా చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు అసహనం వ్యక్తం చేశారు. మా పిల్లలు బాగా చదువుతారని వారిని ఇంత దూరం పంపించి ఇక్కడకి పంపించి చదివిస్తున్నామని, కానీ పరిస్థితి చుస్తే మాకు భయం కలుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు డెప్యూటీ డైరెక్టర్ మయూరి ముందు ఆందోళన వ్యక్తం చేయడంతో ఆమె విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ మీ పిల్లలకు మంచిగా వైద్యం అందించి, వారిని ఆరోగ్యం గా పంపించే బాధ్యత మాదని ఎవరు అధైర్య పడవద్దని ఆమె వారికి తెలియజేసారు. తప్పు చేసిన వారు ఎవరైనా వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పారు. కనీసం హాస్టల్ లో లైట్లు, ఫ్యాన్లు సరిగా లేవని, దోమల తాకిడి ఎక్కువగా ఉన్నదని, కిటికీలకు దోమలు రాకుండా మెస్సులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు డి డి ద్రుష్టికి తీసుకువెళ్లార. మా గ్రామం లో హాస్టల్ లో జరిగిన ఈ ఘటన చాలా బాధాకరమని, హాస్టల్ లో విద్యార్థులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన నేను అందుబాటులో ఉంటానని, వారు ఆరోగ్యం గా తిరిగి మరలా హాస్టల్ కు రావాలని, మా గ్రామం నుండి ఏ సహాయం కావాలన్న నాకు ఫోన్ చేస్తే నేను అందుబాటులో ఉండి మీకు కావాల్సినవి నేను ఏర్పాటు చేయగలనని అన్నపర్రు ఎంపీటీసీ సభ్యులు కల్లూరి నాగేశ్వరరావు డెప్యూటీ డైరెక్టర్ ముయూరి కి తెలియజేసారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**– రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకట్**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ అన్నారు. శనివారం మంగళగిరి –తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి చినకాకాని ఎన్ఆర్ఐ వైజంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిబుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 16 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి రూ. 16,810 లు జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. రహదారులపై ప్రతి ఒక్కరూ సురక్షితంగా పయనించాలన్నారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, లేకుంటే వారు కూడా చట్టపరంగా బాధ్యులవుతారని హెచ్చరించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని, అందువలన మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. మద్యపానం సేవించి వాహనాలను నడిపే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని రూరల్ ఎస్ఐ వెంకట్ హెచ్చరించారు.



# తెనాలిలో సచివాలయ ఉద్యోగుల ఆత్మ గౌరవ సదస్సు




**తెనాలి, మేజర్ న్యూస్ :** డెమోక్రటిక్ ఏపీ జి ఎస్ డబ్ల్యు ఎస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవ సదస్సు తెనాలిలోని సామ్రాట్ హెూటల్ లో శనివారం నిర్వహించారు. సదస్సులో ఏ సి కోఆర్డినేటర్ బండికల సతీష్ మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాల ఉద్యోగులకు సచివాలయ కేంద్రంగా ఆత్మగౌరవంతో విధులు నిర్వహించాల్సి ఉండగా గతంలో వాలంటీర్లు పనిచేసిన క్లస్టర్లు మాకు బదలాయించడం, డోర్ టు డోర్ సర్వేల విధానాన్ని వెనక్కు తీసుకునే విధంగా పునర్ ఆలోచించాలని కోరారు. స్పష్టమైన జాబ్ చార్ట్ అమలు, నేషనల్ ఇంక్రిమెంట్ల మంజూరు, సర్వీస్ రూల్స్ రూపకల్పన చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు రాత్రి వేళల్లో సర్వే డ్యూటీలో ఉన్న మినహాయించాలని కోరారు. వారు భద్రతతో ఉద్యోగాన్ని చేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల మీద లైంగిక దాడులకు ప్రయత్నిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ చైర్మన్ జోసెఫ్ కిషోర్ మాట్లాడుతూ వివిధ సర్వేల వల్ల సచివాలయ కేంద్రంగా విధులు నిర్వహించేందుకు, ప్రజలకు అందుబాటులో ఉండడానికి ఉద్యోగులకు చాలా ఇబ్బందికరంగా ఉందని, సెలవు దినాల్లో కూడా కార్యాలయానికి రావాలని ఆదేశించడంతో ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు.

రాష్ట్రంలోని దాదాపు 28 గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని, జే ఏ సిలుగా చలామణి అవుతున్న వారు ప్రభుత్వానికి అల్టిమేట్ ఇచ్చేటప్పుడు అందరి మనోభావాలు తెలుసుకొని ఇవ్వాలని కోరారు. అవగాహన లేని ప్రకటనలు చేయడం ద్వారా సామాన్య ఉద్యోగులు తీవ్రమైన ఆందోళన గురవుతున్నారని, ఇటీవల పెన్షన్ పంపిణీ నిలుపుదల విషయంలో కూడా కొన్ని జేఏసీల మాటలు విని సామాన్య ఉద్యోగులు పెన్షన్ పంపిణీ సకాలంలో చేయకపోవడం వల్ల క్రమశిక్షణ చర్యలకు బాధ్యులవుతున్నారని అన్నారు. ఉద్యోగం చేసిన ఉద్యోగుల మనోభావాలను ప్రతిభంభించేలా పనిచేయాలని, డెమొక్రటిక్ జేఏసీ అందరి మనోభావాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకొని భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తారని తెలిపారు. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి కిరణ్, ప్రధాన కార్యదర్శి అప్పిగట్ల కిషోర్, ట్రెజరర్ టి దుర్గాప్రసాద్, జేఏసీ వ్యవస్థాపకులు సామ్యూల్ డైమండ్ బాబు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు , ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేష్ జీవన్ సాగర్, కీర్తి సాగర్ తదితరులు పాల్గొన్నారు. జేఏసీ రాష్ట్ర సదస్సుకు అంబేద్కర్ సేవా ట్రస్ట్ మరియు వివిధ ప్రజా సంఘాలు మద్దతు పలికాయి.

# తెనాలి అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని, రాష్ట్రమంత్రి నాదెండ్ల





**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పూలే కాలనీ వద్ద రూ. 30 కోట్లతో పది మిలియన్ లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన మురుగునీటి శుద్ధి ప్లాంట్ ను కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ లు ప్రారంభించారు. శనివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ జే రామ అప్పలనాయుడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ తెనాలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు కావడం శుభసూచకమన్నారు. మురుగు నీటిని శుద్ధి చేసుకుని తిరిగి ఆ నీటిని వాడుకునే అవకాశం తెనాలి ప్రజలకు అందుబాటులోకి రావడం శుభపరిణామం అన్నారు. శుద్ధి చేసిన నీటిని తాగటానికి, స్నానమాచరించడానికి మినహా ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చు అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో, పట్టణాలలో ఇప్పటికే మురుగునీటి శుద్ధి ప్లాంట్లు పనిచేస్తున్నాయన్నారు. ఆ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తెనాలి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. పట్టణంలో జగ్గడిగుంట ప్రాంతంలో గల టిడ్కో నివాస గృహ సముదాయాల వద్ద మరో మురుగునీటి శుద్ధి ప్లాంట్ త్వరలోనే ఏర్పాటు అవుతుందభారీ. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు పనిచేస్తే మురుగునీటి ద్వారా వచ్చే వ్యర్థాలను పంటచేలలోకి పంపకుండా చేసుకోవచ్చన్నారు. దానివలన సారవంతమైన పంటల భూములు సైతం దెబ్బతినకుండా ఉండటమే కాక పంటలను సైతం కాపాడుకోగలుగుతామన్నారు. శుద్ధి చేసిన మురుగునీటిని సాగునీటి అవసరాలకు వ్యతిరేక వాడుకోవచ్చు అన్నారు. ప్రతి అడుగు ప్రజల కోసమే పట్టణ అభివృద్ధి కోసమే అన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సి ఆర్ డి ఏ పరిధిలో ఉన్న తెనాలి పట్టణం మరింత అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి ప్రజల సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పనిచేస్తుందన్నారు. వందేళ్ళ చరిత్ర దాటిన పురపాలక సంఘంలో వైసిపి పాలనలో నామమాత్రపు అభివృద్ధికి పరిమితం కావాల్సి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో పట్టణం నుండి గుంటూరు విజయవాడ వంటి ప్రధాన నగరాలకు వెళ్లే మార్గాలను విస్తరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జి డి సి ఎం ఎస్ గుంటూరు చైర్మన్ వడ్రానం హరిబాబు నాయుడు, కౌన్సిలర్ కటారి శాంత కుమారి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కటారు వాసుదేవ నాయుడు, ఇంజనీరింగ్ విభాగం అధికార సిబ్బంది, పారిశుద్ధ్య విభాగం అధికార సిబ్బంది కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# అండర్ 14,17కు ఎస్టీ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుండి 18 ఎంపిక

**కారంపూడి మేజర్ న్యూస్ :** ఈ నెల 17, 18న గురజాల డివిజన్ స్థాయిలో జరగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయిలో కారంపూడి పట్టణంలోని ఎస్టి జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుండి 18 మంది విద్యార్థులు అండర్ 14, 17 కు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిని ఫాదర్ మర్రి. అనిల్ కుమార్, ప్రిన్సిపల్ బినోమ అభినందించారు. ఫాదార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ చదువు తోపాటు, గేమ్స్ కూడా అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఎంత ముందుకు తీసుకెళుతున్న ఎస్టి జోన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు మండలంలో ఓ ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లు ఆయన తెలిపారు. తమ స్కూల్ నుండి 18 మంది విద్యార్థులు ఎంపికవడం ఎంతో గర్వించదగ్గ విషయమని అయన అన్నారు. దీంతోపాటు విద్యార్థులను పీట్స్ నేనావత్ శివకృష్ణ నాయక్, నందిని, తదితర ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



# బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది

## – నరసింహరావు తల్లిదండ్రులకు మంత్రి సవిత భరోసా



**గుంటూరు మేజర్ న్యూస్ :** 'మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది, మీ బిడ్డ కోలుకునేలా మెరుగైన వైద్యమందిస్తాం.. అధైర్యపడొద్దు' అంటూ ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్న అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థి నరసింహరావు తల్లిదండ్రులకు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్. సవిత భరోసా ఇచ్చారు. జీజీహెచ్ లో చికిత్స పొందుతున్న బీసీ హాస్టల్ విద్యార్థి నరసింహకు మెరుగైన వైద్యం కోసం మంత్రి సవిత ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు శనివారం ఎయిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న విద్యార్థిని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి సత్యనారాయణతో కలిసి మంత్రి సవిత పరామర్శించారు. నరసింహా ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవల గురించి అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి తక్షణమే కోలుకునేలా వైద్య సేవలందించాలని మంత్రి సవిత తెలిపారు. ఎయిమ్స్ డైరెక్టర్ నటరాజన్ తోనూ మంత్రి సవిత ఫోన్లో మాట్లాడారు. మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని ఆయన తెలిపారు. అక్కడే ఉన్నవిద్యార్థి తల్లిదండ్రులు గురవయ్య, సుజాతను మంత్రి పరామర్శిస్తూ ఓదార్చారు. 'మీ బిడ్డకు మెరుగైన వైద్యం అందిస్తాం,మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది,అధైర్యపడొద్దు' అంటూ భరోసా ఇచ్చారు. విద్యార్థి ఆరోగ్యం మెరుగుపడే వరకూ ఆసుపత్రిలోనే బీసీ సంక్షేమ శాఖాధికారులు ఉండాలని మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి సవిత వెంట జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి మయూరి, ఇతర అధికారులు ఉన్నారు.

# మాచవరంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**మాచవరం, మేజర్ న్యూస్ :** బాలికలు చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని సిడిపిఓ రాజేశ్వరి అన్నారు. మండల కేంద్రమైన మాచవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిడుగురాళ్ల ప్రాజెక్టు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ బాలికలు కు చదువుతోపాటు, ఆట పోటీలు మానసిక వికాసానికి దోహదపడతాయని ఆమె అన్నారు. బాలికలకు పలు ఆటో పోటీలు నిర్వహించి గెలుపొందిన బాలికలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ ఆఫీసు నుండి కే శ్రీనివాసరావు, మాచవరం మండలం ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎ. వెంకటలక్ష్మి, కే కోటేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గి ఇందిరమ్మ కాలనీలో దుర్భర పరిస్థితులు : డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా వైఫల్యం



**దుర్గి మేజర్ న్యూస్ :**
దుర్గి మండల ప్రధాన కేంద్రానికి అతి సమీపంలో ఉన్నా ఇందిరమ్మ కాలనీ ప్రజలు ప్రస్తుతం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా వైఫల్యం చెందడంతో మురుగు నీరు వీధుల్లో నిల్వవడంతో కాలనీవాసులు దుర్వాసనతో, దోమలతో, రోగాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితులు కొనసాగు తుండడం స్థానిక ప్రజలు ఆగ్రహంతో చింతిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇంతకాలం ఏం చేస్తున్నారు అంటూ నివాసులు ప్రశ్నిస్తున్నారు. సుమారు 18 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ ఇందిరమ్మ కాలనీ ఇప్పటికీ అభివృద్ధి కాంతి చూడలేదు. సుమారు 400 కుటుంబాలు, దాదాపు 1000 మంది నివసిస్తున్న ఈ కాలనీలో ఓట్ల సమయంలో మాత్రమే నాయకులు వస్తారని, తర్వాత వారి చూపే కనిపించదని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రజలు ప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమని చెబుతున్నారు. కాలనీలో డ్రైనేజీ, రహదారి, మురుగునీటి పారుదల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. కాలనీవాసులు అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని శుభ్రతా పనులు చేపట్టాలని, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు పాల్గొన్న ఉద్యోగులు, హమాలీలు రైతులు

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** పిఎం ధన్ , ధాన్య కృషి యోజన, దళ్హాన్ ,ఆత్మ నిర్భరతి, మిషన్, వ్యవసాయ వ్యవస్థాపన, పశు పాలన, మత్స్యపాలన, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో అన్నదాతల గౌరవం, సమృద్ధి దేశ నిర్మాణం పట్ల కృత నిశ్చయంతో 42 వేల కోట్లకు పైగా విలువైన వ్యవసాయ పథకాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం రైతులకు అర్పించిన దృశ్యాల.ను ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభమైన కార్యక్రమాన్ని దుగ్గిరాల మార్కెట్ యార్డులో రైతులు ఉద్యోగులు వీక్షించారు . దుగ్గిరాల మార్కెట్ యార్డులో చైర్మన్ జాన్సీ రాణి పాల్గొని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. యార్డులో పాల్గొన్నరైతులు, హమాలీలు, వ్యాపారులు, టీవీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన వ్యవసాయ అవస్థాపన ,పశుపాలన ,మత్స్య పాలన, ఆహార ప్రాసెసింగ్ రంగాల్లో 1100 కు పైగా ప్రవేశపెట్టిన పథకాలనురైతులు ఉపయోగించుకోవాలని కోరారు . కార్యక్రమంలో యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి జై వి సుబ్బారావు ,వైస్ చైర్మన్ రవి కిషోర్ ,డైరెక్టర్లు, హమాలీలు, వ్యాపారులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

**– రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకట్**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంగళగిరి రూరల్ పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసినా, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు జరిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజల ఫిర్యాదులు రాయడానికి పోలీస్ సిబ్బంది కేటాయింపు

**– జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కారాల వ్యవస్థ(PGRS)" కార్యక్రమంలో ప్రజల ఫిర్యాదులు రాయటానికి ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తమ సమస్యలు విన్నవించుకోవడానికి వస్తున్న ప్రజలు తమ ఫిర్యాదులు రాసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా ఫిర్యాదులు రాయించుకోవడానికి డబ్బులు కూడా వెచ్చిస్తున్నారని, పేద ప్రజలు నగదు చెల్లించలేక అవస్తలు పడుతున్నారని జిల్లా ఎస్పీ దృష్టికి వచ్చినది. ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యం గా పని చేస్తున్న ఎస్పీ ప్రజల ఫిర్యాదులు రాసి పెట్టడానికి సుశిక్షితులైన పోలీస్ సిబ్బందినీ కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సోమవారం నుండి జిల్లా పోలీస్ కార్యాలయంలో PGRS కార్యక్రమానికి వచ్చే ప్రజలకు వారి ఫిర్యాదులు రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయపడతారు అని ఎస్పీ తెలిపారు.

# కామన్ జోనింగ్ పై అభ్యంతరాలు తెలియచేయండి

**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు కామన్ జోనింగ్ నిబంధనలు తయారు చేసి గత నెల 29 న అత్యవసర సంచికలో ప్రచురించిందని మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒకే జోనింగ్ రెగ్యులేషన్ ఉండాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన నిబంధనల కాపీలను తెనాలి మున్సిపల్ కార్యాలయం, వార్డు సచివాలయాల్లోని నోటీస్ బోర్డులలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిని అందరూ పరిశీలించి సూచనలు, సలహాలు అభ్యంతరాలు dctp.ap@gmail.comకు మెయిల్ ద్వారా తెలియచేయాలని సూచించారు.

# సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూటమి నాయకులు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం కు చెందిన బిట్ర వనజ కి మంజూరైన రూ. 36,569, బెల్లంకొండ ఆంజనేయులు కు మంజూరైన రూ. 51,551 విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆకుల ఉమా మహేశ్వరరావు,నీలం అంకారావు, ఆకుల ఆకుల పానకాలరావు, గడదాసు రంగారావు, కర్నాటి శివ సత్యనారాయణ, ఫిరోజ్ ఖాన్, యలమంచిలి పద్మజ, జనసేన నాయకులు లేళ్ల సాయి నందన్, ఆకుల అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు శ్రేష్ట విద్యాసేవ పురస్కార అవార్డులు అందజేత



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు రాష్ట్ర, జిల్లా శ్రేష్ట విద్యాసేవ పురస్కర అవార్డులు అందజేశారు . శనివారం గుంటూరులోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ అవార్డులను ప్రధానోత్సవ కార్యక్రమానికి డిస్టిక్ ప్రెసిడెంట్ చిన్న శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ ఏ ఎస్ రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ రాష్ట్ర కార్యదర్శి సోము సురేందర్ రెడ్డి లు రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహన్ రావు, రాష్ట్ర కోశాధికారి సాదినేని శ్రీనివాసరావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను అందించడంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమైందన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పవిత్రమైన వృత్తిని ప్రతి ఒక్కరం గౌరవించి వారి వద్ద నుండి మనం నేర్చుకునే విద్యాబుద్ధులే దేశ ప్రగతికి మూలాలని పేర్కొన్నారు. ప్రైవేట్ స్కూల్స్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు కృషిని గుర్తించి ఇలాంటి పురస్కారాలు అందజేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ పురస్కారాలు సుమారు 120 మందికి అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఫుడ్ సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్ బాబు, కోనూరు జయకుమార్, పఠాన్ ముసరత్, నక్కజార్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ యూనివర్సిటీలో 5జీ ల్యాబ్ ప్రారంభం

**– విద్యార్థుల పరిశోధనలకు దోహదం**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి వద్ద ఉన్న విజ్ఞాన్ యూనివర్సిటీలో భారత ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డీవోటీ) ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన 5జీ ల్యాబ్ – గ్లోబల్ డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ ల్యాబ్‌ను బీఎస్ఎన్ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఏ. రాబర్ట్ జే రవి వర్చువల్‌గా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5జీ ల్యాబ్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు 5జీ సాంకేతికతలలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, స్మార్ట్ సిటీస్, లాజిస్టిక్స్, ఈ%–%గవర్నెన్స్ వంటి కీలక రంగాలలో నవీన ఆవిష్కరణలు మరియు అనువర్తనాలను అభివృద్ధి చేసే దిశగా ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. ల్యాబ్‌లో పూర్తిస్థాయి 5జీ స్టాండలోన్ సెటప్ ఏర్పాటు చేయబడిందని, ఇందులో 5జీ సిమ్‌లు, డాంగిల్స్, ఐవోటీ గేట్‌వేలు, రౌటర్లు, అప్లికేషన్ సర్వర్లు మొదలైన పరికరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇవి విద్యార్థులు, పరిశోధకులు ప్రయోగాలు చేయడానికి, పరిశోధన నిర్వహించడానికి లైవ్ 5జీ వాతావరణం అందిస్తాయన్నారు. అంతేకాకుండా అకాడెమియా – ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు కి మద్దతు అందించబడుతుందన్నారు. అలాగే దేశం 6జీ సాంకేతికతకు సిద్ధమయ్యే దిశలో పునాది వేస్తుందని వెల్లడించారు. అదేవిధంగా, వర్చువల్ ల్యాబ్స్, ఆగ్మెంటెడ్ లెర్నింగ్, ఆన్‌లైన్ ప్రాక్టికల్స్ ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుభవించగలరని చెప్పారు.

కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన బీఎస్ఎన్ఎల్ ఏపీ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. శేషాచలం మాట్లాడుతూ 5జీ ల్యాబ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, విద్యార్థులు రియల్ టైమ్‌లో కలిసి పనిచేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ప్రాజెక్ట్ ఆధారిత లెర్నింగ్, లైవ్ డేటా అనలిటిక్స్ ద్వారా పరిశోధన మరింత బలోపేతం అవుతుందని వివరించారు.

విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు నూతన సాంకేతికతలలో ముందంజలో ఉండేందుకు ఈ 5జీ ల్యాబ్ ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. "ఇది పరిశోధన, ఆవిష్కరణ, పరిశ్రమ – విద్యా భాగస్వామ్యానికి కొత్త మార్గాలను తెరుస్తుంది. విద్యార్థులు, పరిశోధకులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ 2023 కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటనకు అనుగుణంగా, భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ శాఖ దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యాసంస్థల్లో 100 "5జీ యూజ్ కేస్ ల్యాబ్స్" స్థాపించేందుకు ఒక దూరదృష్టి ప్రణాళికను ప్రారంభించిందన్నారు. భారత ప్రధానమంత్రి గారు 2023 అక్టోబర్ 27న ఇండియా మొబైల్ కాంగ్రెస్ సందర్భంగా ఈ జాబితాను ప్రకటించినప్పుడు, విజ్ఞాన్స్ వర్సిటీ ఈ 100 సంస్థలలో ఒకటిగా ఎంపిక కావడం విశేష గౌరవ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఘనంగా ధన మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ దత్తాత్రేయ ప్రతిష్ట

**– ధ్వజస్తంభం ప్రతిష్ఠకు చురుకుగా ఏర్పాట్లు**
**– ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనకు నిర్మిస్తున్న యాగశాలలో ఏర్పాటు చేసిన హోమగుండాలు**



**కారంపూడి మేజర్ న్యూస్ :** మండలం లోని ఒప్పిచర్ల గ్రామ శివారులోని నల్లమల్ల అడవుల్లో స్వయంభువుగా వెలసిన శ్రీ ధన మల్లేశ్వర స్వామి వారి ధ్వజ స్తంభం, శ్రీ అవధూత వాయువు దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టను ఆదివారం ఉదయం 11:45 నిముషాలకు పునః ప్రతిష్ఠిస్తున్నాట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. అవధూత దత్త పిటా శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి అనుగ్రహంతో శ్రీ శ్రీ దత్త విజయానంద బాల స్వామీజీ స్వామివారి ఆశీస్సులతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులు పాటు నుండి నల్లమల అడవుల్లో స్వయంభూగా వెలసిన శ్రీ ధనమల్లేశ్వర స్వామి వారి ప్రాంగణంలోని యాగశాలలో 12 మంది అయ్యావారులతో ప్రత్యేక హోమాలను జరిపిస్తున్నారు.

ధ్వజస్తంభం కర్రను ఇప్పటికే స్వామివారి ఆలయం వద్దకు చేర్చారు. అలాగే దత్తాత్రేయ స్వామి వారి విగ్రహాన్ని కూడా మండపం వద్దకు చేర్చి ప్రత్యేక పూజ కార్యక్రమం కూడా జరిపిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని భక్త ప్రజలందరూ స్వామి వారి పునఃప్రతిష్ట కార్యక్రమంలో భాగస్వామ్యం స్వామి వారి అనుగ్రహం పొంది.. స్వామి వారి తీర్థ ప్రసాదములు సేకరించవలసిందిగా కోరారు. అనంతరం దేవాలయంలో భారీ ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# అన్నా క్యాంటీన్ల వినియోగదారుల సంఖ్య రోజుకి పెరుగుతుంది : పులి శ్రీనివాసులు

**గుంటూరు మేజర్ న్యూస్ :** అన్నా క్యాంటీన్లల్లో ఆహారం కోసం వచ్చే వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని, అందుకు తగిన విధంగా క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా అక్షయ పాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. కమిషనర్ శనివారం మిర్చి యార్డ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,అన్న క్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పరిశీలించి, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే క్యాంటీన్లలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ లను స్కాన్ చేయడం ద్వారా క్యాంటీన్లలో అందించే ఆహారం, ఇతర సమస్యలపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియచేయ వచ్చన్నారు. క్యాంటీన్లలో లైట్లు, ట్యాప్ ల రిపేర్ ఉంటె ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.



# ఆధునిక దేవాలయాల అమ్మకం అక్రమం

## – వైద్య కళాశాలల ప్రై'వేటు'కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు మేజర్ న్యూస్ :** పేదలకు ఎంతగానో ఉపయోగపడే వైద్య కళాశాలలు, వాటికి అనుబంధంగా ప్రభుత్వ రంగంలో పూర్తి కార్పొరేట్ హంగులతో ఏర్పాటయ్యే బోధనాసుపత్రులకు కూటమి ప్రభుత్వం మోకాలడ్డుతుందని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. ఆధునిక దేవాలయాల అమ్మకం అక్రమమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కీడు చేసే వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు తక్షణమే స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వ కూసాలు కదిలిస్తామని ఆయన హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపు మేరకు వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి శనివారం గుంటూరులో శ్రీకారం చుట్టారు. తొలుత తాను స్వయంగా సంతకం పెట్టి తర్వాత ప్రజలతో దగ్గరుండి మరీ సంతకాలు చేయించారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, అవనిలోని దేవతలు – వైద్యులు! ఆధునిక దేవాలయాలు – వైద్య కళాశాలలు!! అందుకే ప్రజలకు కనిపించే ప్రత్యక్ష దేవుళ్ళైన వైద్యులను ప్రభుత్వ రంగం ద్వారా పెద్ద సంఖ్యలో తయారు చేసి తద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలన్న సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ 8,500 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినట్లు శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. తద్వారా ఈ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ద్వారా పేద విద్యార్థులను సైతం ప్రాణం పోసే వైద్యులుగా తీర్చిదిద్దాలని ఆయన తలపోశారు. మరోవైపు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఏర్పడే బోధనాసుపత్రుల వలన లక్షలాది మంది పేద వర్గాల ప్రజలకు ఉచితంగా వైద్యం అందుతుందని ఆయన వివరించారు. అయితే.. పేద విద్యార్థులు కనీసం ఇంగ్లీష్ మీడియంలో చదవడమే పాపంగా భావించే పెత్తందారీ పోకడలు గల ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు – పేదలు డాక్టర్లు కావడాన్ని తట్టుకోగలరా…? పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా పొందుతుంటే భరించగలరా..? అని ఆయన ప్రశ్నించారు. ఎంత మాత్రం తట్టుకోలేరు కనుకనే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే పన్నాగం పన్నారని ఆయన ఆరోపించారు.



ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా వైసీపీ అధినేత జగన్ నవంబరు 22 వరకు కార్యాచరణ నిర్దేశించినట్లు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. దాని ప్రకారం గ్రామ, వార్డు స్థాయిల్లో రచ్చబండ పెట్టి అన్నింటిపై ప్రజల్లో ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు. అక్టోబరు 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నవంబరు 12న అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి, ప్రతి గ్రామం నుంచి 500 సంతకాల చొప్పున ప్రతి నియోజకవర్గంలో 50 వేలకు తగ్గకుండా, రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం కోటి సంతకాలు సేకరించి ఆ ప్రతులను రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. పేద ప్రజలకు శాపంగా మారిన ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వం పట్ల తమ వ్యతిరేకతని ఎలుగెత్తి చాటాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), పాపతోటి అంబేద్కర్, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి పైపులైన్ల లీకులకు వెంటనే మరమ్మత్తులు నిర్వహించండి : పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరంలో త్రాగు నీటి పైపు లైన్లకు లీకులు ఏర్పడితే వెంటనే వాటికి మరమ్మతులు నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగర పర్యటనలో భాగంగా బ్రాడిపేట, శంకర్ విలాస్ ఆర్.ఓ.బి పనులు, డొంక రోడ్డు మరియు శ్రీనగర్ ప్రాంతాలలో పర్యటించి త్రాగు నీటి పైపు లైన్లు మరియు పారిశుధ్య పనులను తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో తొలుత బ్రాడీపేట ప్రాంతంలో ప్రాంతంలో పర్యటించి, సదరు ప్రాంతంలో త్రాగు నీటి పైపు లైన్ లీకు ఉండుట గమనించి, వెంటనే సదరు పైపు లైన్ కు మరమ్మతులు నిరహించాలని ఆదేశించారు. అలాగే నగరంలో ఎక్కడ పైపు లైన్లకు లీకులు ఏర్పడినా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత తీసుకొని వెంటనే వాటికీ మరమ్మతులు నిర్వహించి, త్రాగు నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. అంతేకాక సైడు కాలువల్లో త్రాగు నీటి పైపులు ఉంటె వాటిని తొలగించాలని ఇప్పటికే పలుమార్లు ఆదేశించుట జరిగిందని, ఇంకా ఏమైనా పైపు లైన్లు సైడు కాలువల్లో ఉంటె వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. అనంతరం శంకర్ విలాస్ ఆర్.ఓ.బి నిర్మాణ ప్రాంతాన్ని తనిఖీ చేసి, సదరు ప్రాంతంలో పిల్లర్స్ నిర్మాణం కొరకు తవ్విన మట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, అంతే కాక సర్వీస్ రోడ్డులో రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మట్టి తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డొంక రోడ్డు మరియు శ్రీనగర్ ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పనులను తనిఖీ చేసి, కమర్షియల్ వ్యర్థాలను సేకరిస్తున్న ఏజెన్సి వారు సేకరించిన వ్యర్థాలను రోడ్ల మార్జిన్లలో వేయకుండా పర్యవేక్షణ చేయాలని, అలాగే పారిశుధ్య కార్మికులు ప్రతి రోజు ఉదయం ప్రధాన రహదారులు శుభ్రం చేసి, డోర్ టు డోర్ వ్యర్థాలను సేకరించాలని, మధ్యాన్నం విధిగా సైడు కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈ.ఈ వేణు, ఎ.సి.పి రెహమాన్, యస్.యస్ లు, ఏ.ఈ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# సొంత నగదుతో కొత్త ఆటో కొనిచ్చిన ఎమ్మెల్యే

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరోసారి పేదల జీవితాల్లో వెలుగులు నింపారు. శనివారం ఒక సామాన్య ఆటో డ్రైవర్ అయిన అవుల సుబ్బారావు తన ఆర్థిక ఇబ్బందులను తీర్చాలని ఎమ్మెల్యే ని కలిసి వేడుకున్నారు. సుబ్బారావు, నరసరావుపేటలోని ఒకటో వార్డ్ నివాసి, సొంత ఆటో లేక కుటుంబ పోషణకు ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. సుబ్బారావు విన్నపాన్ని ఆలకించిన ఎమ్మెల్యే , వెంటనే స్పందించి తన సొంత ఆర్థిక వనరులతో కొత్త ఆటో కొనుగోలు చేయించారు. ఆసుపత్రి ముందు జరిగిన ఈ ఘటనలో, ఎమ్మెల్యే స్వయంగా సుబ్బారావుకు ఆటో అందజేశారు. ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్న సుబ్బారావు ఎమ్మెల్యే కి నమస్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు గుంటూరు రోడ్డు పై సుబ్బారావుతో కలిసి ఆటో నడిపి, ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను స్వయంగా అర్థం చేసుకున్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణల కారణంగా ఆటోల ధరలు తగ్గిన నేపథ్యంలో ఈ సహాయం సాధ్యమైందని ఎమ్మెల్యే తెలిపారు.



నరసరావుపేట టీడీపీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు స్వయంగా ఆటోను నడిపి, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపీపీ (పబ్లిక్–ప్రైవేట్–పీపుల్) పథకాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తూ, నరసరావుపేట నియోజకవర్గంలో పేద కుటుంబాలను ఆర్థికంగా స్థిరీకరించే దిశగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముందున్నారు. కులం, మతం, ప్రాంతం వంటి భేదాలను పక్కనపెట్టి, న్యాయం చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "ప్రతి ఒక్కరికీ మనసు ఉంటుంది, కానీ స్పందించే మనసు ఉన్న నాయకుడు మన డాక్టర్ చదలవాడ అరవింద బాబు" అని స్థానికులు కొనియాడారు. ఈ ఘటన నరసరావుపేటలో "ఇన్‌స్టంట్ జస్టిస్"కు ఒక ఉదాహరణగా నిలిచింది, ఇది ప్రజల్లో ఆశాకిరణం రగిలించింది.

# నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు భారత ప్రధాన న్యాయమూర్తి దళితుడు అయిన జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయిపై జరిగిన అమానుష దాడికి నిరసనగా 13వ తారీఖున గుంటూరు జిల్లా కలెక్టరేట్ ముందు నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడానికి జిల్లావ్యాప్తంగా ఎమ్ ఆర్ పి ఎస్, ఎమ్ ఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దున్నా ఎమ్ ఎస్ పి రాష్ట్ర సీనియర్ నాయకులుదున్నా సాంబయ్య మాదిగ అన్నారు. శనివారం సాయంత్రం పెదనందిపాడు అంబెద్కర్ బొమ్మ సెంటర్ లో జరిగిన సమావేశం లో దున్నా సాంబయ్య మాదిగ మాట్లాడుతూ 17వ తేదిన అన్ని మండల కేంద్రాలలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శిస్తూ తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు ఇవ్వాలని, తదనంతరం చలో అమరావతి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి వందలాదిమంది అమరావతికి తరలి వెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని రేపటి నుండి పై మూడు కార్యక్రమాలను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ అవిశ్రాంతంగా అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు వరగాని కైసరు మాదిగ, పాలేపు రమేష్ మాదిగ, తోడేటి రమేష్ మాదిగ, రాజుపాలెపు ఏసుబాబు మాదిగ, శ్రీరామ్ మాదిగ, సరిమళ్ళ నాగరాజు మాదిగ, మరియు ఎమ్ ఆర్ పి ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ గా గంగాధర్ ఎన్నిక



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించిన సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సచివాలయంలోని వారి కార్యాలయం నందు కలిసి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా పార్టీ కోసం పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్న గంగాధర్ కు భారతీయ జనతా పార్టీ ఇచ్చిన గౌరవమే బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాధ్యత అని పార్టీ కోసం నిబద్ధతతో నిజాయితీగా పని చేసిన గంగాధర్ కార్పొరేషన్ అభివృద్ధికి, పేద బ్రాహ్మణులు గుర్తించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచిస్తూ అభినందనలు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్ బిజెపి సీనియర్ నాయకులు ఈమని మాధవరెడ్డి యువమోర్చా నాయకులు జంధ్యాల సాయి రాధాకృష్ణ తదితరులు వున్నారు.

# పలు క్రీడా రంగంలో గీతిక సి బి ఎస్ ఇ విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం

## – గెలుపొందిన విద్యార్థులకు అభినందించిన ఛైర్మన్ తాళ్లపల్లి బాలగంగాధర్ రెడ్డి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్లో ది: 8, 9 మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో గీతిక సి.బి.ఎస్.ఇ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పలు క్రీడల్లో డివిజన్ స్థాయి క్రీడాకారులు ఎంపికయ్యారు. ఖో ఖో, కబ్బడి, లాంగ్ జంప్, షాట్ పుట్, చెస్ , మరియు రన్నింగ్ పోటీలలో గీతిక విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ పలువురిని అలరించింది. త్వరలో జరగనున్న డివిజన్ స్థాయి పోటీలకు సి బి ఎస్ ఇ పాఠశాలకు చెందిన జశ్వంత్, శ్రీనివాస్ , హర్షవర్ధన్, జాషువా, హర్ష, హేమలత, మోక్ష, మౌనిక, కీర్తి, దేవర్తిని, అనిత, ఝాన్సీ , స్మిత, రేఖాతన్వి, రిషి, గణేష్, ఝాన్సీలు ఎంపికయ్యారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. కంఠంరాజు కొండూరు ,పెదపాలెం పెదకొండూరు గ్రామాల్లో సుమారు రెండున్నర లక్షల పైగా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షురాలు కే. సం నేని శ్రీ అనిత, పెదపాలెం గ్రామ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, ఎంపిటిసి. పు తుంబాక సాయి కృష్ణ,ఎన్ .యాకోబు ,కే .వెంకటేష్ పోసాని వెంకట అప్పారావు, ఎం .ధనుంజయ రావు ,కె. నరసింహ, శిరసాని కిషోర్, కేస. 0నేని వాసు బాబు డి ,సురేష్ తదితరులు హాజరైనారు ., కంఠంరాజు కొండూరు గ్రామంలో కడియాల లక్ష్మి మాధవికి 30 ,0 28 రూపాయల చెక్కును పెదపాలెం గ్రామంలో బి .రాజేంద్రప్రసాద్ కు 1,27,619 చెక్కును, పేద కొండూరు గ్రామంలో ఎం గంగాధర కు 44, 014 ల. చెక్కును అందజేశారు.








జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307


# శారదానికేతనము బలోపేతానికి సమిష్టి కృషి జరగాలి

- లోక్ సభ తెదేపా ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయులు,. వెల్లడి
- అదన్నపు గదులు ప్రారంభం
- మహిళా సాధికారత కోసం పాటుపడి న వున్న



**గుంటూరు, మేజర్ న్యూస్ :** శారదానికేతనము కల్పిస్తున్న అవకాశాలను అంది పుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆ దిశగా వసతుల కల్పనకు సమిష్టి కృషి జరపాల్సిన అవసరం ఉందని లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. శనివారం ఉదయం శారదానికేతనము అదనపు గదుల నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. లావు శ్రీకృష్ణదేవరాయులు ప్రసంగిస్తూ మహిళా సాధికారత కోసం వంద సంవత్సరాల క్రితమే ఉన్నవ లక్ష్మీనారాయణ, లక్ష్మీబాయమ్మలు కృషి చేశారని, అందులో భాగంగా బాలికల విద్య కోసం 1922లోనే శారదానికేతనమును నెలకొల్పి వసతి, భోజన సదుపాయాన్ని కల్పించడం చారిత్రక కర్తవ్యం గా పేర్కొన్నారు. వితంతవుల పునర్వివాహాలను ప్రోత్సహిస్తూ ఉన్నవ దంపతులు స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ శారదానికేతనమును మరింత అభివృద్ధి పరిచేందుకు దాతలు సహృదయం తో ముందుకు రావడం అభినందనీయమన్నారు. మానవత్వం మూర్తిభవించిన ఉన్నవ దంపతులు ఔన్నత్యం గురించి భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవి అదనపు గదుల నిర్మాణ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గల్లా మాధవి ప్రసంగిస్తూ అంతర్జాతీయ బాలిక దినోత్సవం రోజున శారదానికేతనము నందు అదనంగా 6 తరగతి గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందదాయకమన్నారు. మహిళలకు సరైన అవకాశాలు కల్పించి సమానత్వం వైపు కృషి జరగాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ శారదానికేతనము అభివృద్ధిలో మునగాల జమీందారు రాజానాయని వెంకట రంగారావు రెండు ఎకరాల స్థలాన్ని దానంగా ఇచ్చారని, కొండ వెంకటప్పయ్య పంతులు వినుకొండ వద్ద గల 140 ఎకరాల వ్యవసాయ భూమిని శారదానికేతనము నిర్వహణ కోసం దానం చేశారని, జాగర్లమూడి కుప్పు స్వామి చౌదరి, డా౹౹ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి, పోలిశెట్టి శ్రీహరి ప్రసాదరావు, తమ్మారెడ్డి భరద్వాజ, త్రిపురనేని సాయిచంద్ లతోపాటు వసుధ ఫౌండేషన్, లయన్స్ క్లబ్, నాట్కో లాంటి సంస్థలు వివిధ రూపాలలో సహకారం అందించారని తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ 1902 లోనే కందుకూరి వీరేశలింగం స్ఫూర్తితో ఉన్నవ దంపతులు గుంటూరులో వితంతు వివాహం జరిపించారని స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్ళి నాటి దళితుల, బలహీన వర్గాల స్థితిగతులను ప్రతిబింబిస్తూ మాలపల్లి నవలను ఉన్నవ లక్ష్మీనారాయణ రచించారన్నారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అత్యున్నత స్థాయి కలిగిన 10 పుస్తకాలలో మాలపల్లి ఒకటని తెలిపారు. గాంధీయవాదాన్ని బలంగా నమ్మి బడుగుల జీవితాలలో వెలుగులు నింపడానికి విద్యను ఆయుధంగా చేసుకుని శారదానికేతనమును స్థాపించి వేలాది బాలికల జీవితాలలో మార్పులు తెచ్చిన తత్వవేతలు ఉన్నవ దంపతులన్నారు. ప్రముఖ సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ ఉన్నవ దంపతుల జీవిత ఘట్టాలను, శారదానికేతనము అభివృద్ధి క్రమాన్ని వివరిస్తూ ఆనాటి చారిత్రక విషయాలను కళ్ళకు కట్టినట్టుగా వివరించారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో ఉన్నవ దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఆ మహనీయుల జీవిత కృషిని కీర్తిస్తూ విద్యార్థినులు గీతాలను ఆలపించారు. రమణ బృందం ఆలపించిన దేశభక్తి గీతాలు విద్యార్థులలో ఆలోచనలను రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలో శర్వాణి రెడీమిక్స్ అధినేత పెద్దిరెడ్డి గోపాల రెడ్డి, జె.కె.సి కళాశాల సెక్రటరీ జాగర్లమూడి మురళీమోహన్, కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్, మానవత చైర్మన్ పావులూరి రమేష్, శారదానికేతనము పూర్వ ప్రిన్సిపాల్ డా౹౹ కోగంటి రంగనాయకి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ శ్రీనివాసులు, శారదానికేతనము కరస్పాండెంట్ టి. శ్రీనివాస్, పూర్వ కరస్పాండెంట్ జి. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పి. కోటి రత్నం, హెడ్ మాస్టర్ ఎన్. ఉషా కుమారి, లయన్స్ క్లబ్ పట్టాభిపురం శాఖ ప్రెసిడెంట్ ఎం. లక్ష్మీరాధ, సెక్రటరీ పి. సునీత రజిని, ప్రముఖ రచయిత పెద్ది సాంబశివరావు తదితరులు ప్రసంగించారు.

# జీఎస్టీ ఎగ్జిబిషన్లో రూ.22 లక్షల మేర విక్రయాలు

**గుంటూరు మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఏసీ కళాశాలలో ఏర్పాటుచేసిన జీఎస్టీ ఎగ్జిబిషన్ లో రెండు రోజుల్లో రూ .22 లక్షల మేర విక్రయాలు జరిగాయి. రెండు రోజులు పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జీఎస్టీ ప్రయోజనాలను అందిపుచ్చుకున్నారు. సూపర్ జీఎస్టీ




సూపర్ సేవింగ్స్ పై ప్రభుత్వం సూచించిన మేరకు జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్ కం సేల్ ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు. గృహపుకరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలు, సోలార్ విద్యుత్తు పరికరాలు తదితర వివిధ అంశాలకు సంబంధించిన వస్తువులను ఏర్పాటు చేయడం జరిగింది. నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ ని రెండు స్లాబులకు తగ్గించడం దానిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి జిఎస్టి ప్రయోజనాలను తెలియజేయుటకు ప్రభుత్వం నెల రోజుల పాటు కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఈ వ్యవసాయ రంగం, విద్యారంగం, వైద్యరంగం, పరిశ్రమలు తదితర రంగాల్లో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆయా రంగాలకు సంబంధించిన ప్రజలకు జీఎస్టీ తగ్గుదలను తెలియజేయడం జరుగుతోంది. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ జిల్లా నోడల్ అధికారిగా ప్రత్యేకంగా పర్యవేక్షించేస్తూ జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టకు కృషి చేస్తున్నారు. ఎగ్జిబిషను గుంటూరు తో పాటు వివిధ నియోజకవర్గ కేంద్రాలు తదితర ప్రాంతం పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్లను జిఎస్టి అధికారులు, సంబంధిత అధికారులు పర్యవేక్షించేశారు.

# ఆర్.టి.ఐ పై అవగాహన సదస్సు

**గుంటూరు మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రకృతి వ్యవసాయం విభాగం లో రైతులకు , కేడర్ లకు సమాచార హక్కు చట్టం 2025 పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి సమాచారం అంటే ఏంటి, సమాచారం కొరకు ఏవిధంగా దరఖాస్తు చేసుకోవచ్చు, దరఖాస్తు దారుని హక్కులు ఏంటి, సమాచారాన్ని ఎన్ని రోజులలో అందించాలి అనే విషయాలు వివరించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా కార్యాలయంలో రాజకుమారి ,పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ,సత్యనారాయణ అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ గా వ్యవహారిస్తారు అని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం అధనపు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ, ఎన్.ఎఫ్.ఏ. లు, ఇతర కేదర్లు, రైతులు పాల్గొన్నారు



# ఆహ్లాదకర వాతావరణంలో పోటీలు జరగాలి

- నరేష్ పేరుతో టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం
- ఆటలతో ఆరోగ్యమే కాకుండా క్రమశిక్షణతో మెరుగుపడుతుంది
- డిఎన్ఆర్ ఫౌండేషన్ అధినేత, తెదేపా నాయకులు దరువూరి నాగేశ్వరరావు

**సత్తెనపల్లి రూరల్,మేజర్ న్యూస్ :** ఆటల పోటీలతో ఆరోగ్యం శారీరక దారుడివే కాకుండా క్రమశిక్షణ తో ఇప్పుడు జీవన విధానం అలవాటు ఉందని డిఎన్ఆర్ ఫౌండేషన్ అధినేత తెదేపా నాయకులు దరువూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం పల్నాడు జిల్లా నరేష్ మెమోరియల్ ఫుట్బాల్ టోర్నమెంట్, జడ్పీ హైస్కూల్ సుగాలి కాలనీ సత్తెనపల్లి క్రీడా మైదానంలో జరిగింది. పల్నాడు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ,సీని యర్ వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ఎండి రియాజ్ వారి ఆధ్వర్యంలో ప్రారంభించా.. దరువూరి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆయనతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలినేడి రామస్వామి, గణేష్ ప్రాపర్టీస్ ఎండి పోతంశెట్టి వెంకటేష్, పురుషోత్తం నాయక్, రామకృష్ణ నాయక్ విద్యా కమిటీ వైస్ చైర్మన్ జెడ్ పి హెచ్ ఎస్ సుగాలి , జాన్ బాబు సత్తనపల్లి టౌన్ టిడిపి సెక్రెటరీ, నాగుల్ మీరా జడ్పీహెచ్ఎస్ సుగాలి విద్యా కమిటీ కోఆప్షన్ మెంబర్, తదితరులు పాల్గొన్నారు.



# మన సత్తెనపల్లి " అమూల్యం"

- పట్టుదలతో లక్ష్యాల సాధన సాధ్యమైన నిరూపించిన అమూల్య ప్రియదర్శిని
- ఘనంగా మిస్ ఇండియా అమూల్యకు ఘన సన్మానం

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ, కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చని అనటానికి మిస్ ఇండియా గా మూడో స్థానాన్ని కైవసం చేసుకున్న అమూల్య ప్రియదర్శియే నిదర్శనమని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు పార్కు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పల్నాడు జిల్లా సత్తెనపల్లి కార్తీకేయ ఫంక్షన్ హాలో జరిగిన సన్మానం కార్యక్రమం లో పలువురు పాల్గొని మాట్లాడారు. మన సత్తనపల్లికి చెందిన అమూల్య మిస్ ఇండియా గా ఎంపికవటం గర్వకారణమన్నారు. అనంతరం పలువురు ఆమెను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తు లో మరింత ఉన్న స్థితికి ఎదిగి దేశ ప్రతిష్టలు ఇనుమడింపజేయాలని పలువురు ఆకాం క్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్నిమాపక శాఖ అధికారి కాపు సత్యనారాయణ, చిలుకా రమేష్, శైలజా, బీడీయర్, కాపుగంటి రత్తయ్య, పోతులూరయ్య, రాజవరపు శివ నాగేశ్వరరావు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, సుబ్బారావు, దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, అనుమోలు జయరామ్, దివ్వెల శ్రీనివాసరావు, ఈ.ఏడుకొండలు, కొరబండి అంథోని, రవి త్రిపురమల్లు తదితరులు పాల్గొన్నారు.

